జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం



## నిజామాబాద్

బుధవారం 5 జూన్ 2024 పేజీలు 8

## బీజేపీ విజయోత్సవ సంబురాలు



**నిజామాబాద్,జూన్4:** జిల్లా వ్యాప్తంగా మంగళవారం బీజేపీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉత్కంఠ భరితంగా కొనసాగగా, బీజేపీ ఎంపీగా డీకే అరుణ స్వల్ప మెజార్టీతో గెలుపొందడంతో ఆ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. పాత బస్టాండ్ చౌరస్తా, సెంటర్ చౌక్ బజార్ చౌరస్తాలో బాణాసంచా కాల్చారు. పుర వీధుల గుండా యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. పళ్ల పదవ వార్డులో బీజేపీ శ్రేణులు బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

# నిజామాబాద్‌లో అర్వింద్ విజయం

## జీవన్ రెడ్డిపై 1.13లక్షలకు పైగా ఓట్లతో గెలుపు



**నిజామాబాద్,జూన్4:** నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా మరోమారు ధర్మపురి అర్వింద్ గెలుపొందారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిపై ఆయన 1.13లక్షలకు పైగా ఓట్లతో గెలుపొందారు. ఎన్నికల సరళిని చూస్తే వార్ వన్‌సైడం అన్నట్లుగా సాగింది. అలాగే బిజెపి మొత్తం 8స్థానాల్లో గెలుపొందింది. గతంలో ఉన్న నాలుగు సీట్లను 8కి తెచ్చింది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు సత్తా చాటాయి. నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఆదినుంచి దూసుకుపోయారు. ఈయనకు 2,82,634 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి 45,100 ఓట్ల తేడాతో వెనుకబడి ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాత్రం 2.31 లక్షల ఓట్ల తేడాతో మూడో స్థానానికి పరిమితం అయ్యారు. తెలంగాణలో ఎక్కడా బీఆర్ఎస్ పార్టీ ఆధిక్యంలో కనిపించకపోవడం ఆ పార్టీ శ్రేణులను నిరాశకు గురి చేస్తోంది. మూడో సారి కూడా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని అర్వింద్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. మోడీ మూడోసారి ప్రధాని కానున్నారు.. నిజామాబాద్ పార్లమెంటులో 5 లక్షల స్వయం సహాయక సంఘాలకు కోట్లాది రూపాయల రుణాలు ఇచ్చామన్నారు. 7 లక్షల పైన ఆయుష్మాన్ భారత్ కార్డులిచ్చామన్నారు.గత 2 ఏళ్లుగా పసుపు రైతులకు మేలు చేసేలా స్పైసీస్ బోర్డు, పసుపు బోర్డు పని చేస్తోందన్నారు. కేంద్రం పసుపు ఎగుమతులు పెంచటం ద్వారా రైతులకు మంచి ధరలు వస్తున్నాయని తెలిపారు. ప్రధాని మోడీ చొరవతో పసుపు రైతులకు మేలు చేకూరనుందన్నారు. మోడీ ప్రపంచ దిశానిర్దేశకుడన్నారు. రాజకీయ నాయకుడనే మాటకు అర్థాన్ని మార్చేసిన నేత మోడీ అని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆదిలాబాద్ లోక్‌సభ సీటు నుంచి భాజపా అభ్యర్థి గోడం నగేష్ విజయం సాధించారు. 78వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.నల్గొండలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి విజయం సాధించారు. ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం సాధించారు. వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2.02లక్షల ఓట్లకు పైగామెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3.24లక్షల మెజార్టీతో విజయం సాధించారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ 45వేలకు పైగామెజార్టీతో గెలుపొందారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి 1.95లక్షలకు పైగామెజార్టీతో విజయఢంకా మోగించారు. నాగర్‌కర్నూలులో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి 85వేలకు పైగామెజార్టీతో గెలుపొందారు. నిజామాబాద్‌లో భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ 1.13లక్షలకు పైగామెజార్టీతో విజయం సాధించారు. కరీంనగర్ లోక్‌సభ సీటు నుంచి భాజపా నేత బండి సంజయ్ 2.12లక్షలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1.31లక్షలకు పైగామెజార్టీతో విజయం సాధించారు...మహబూబ్‌నగర్‌లో డికె అరుణ, చేవెళ్లలో కొండా విశ్వేవ్వర్ రెడ్డి, మల్కాజిగిరిలో ఈటెల రాజేంద్ విజయం సాధించారు.

## పలకరించిన తొలకరి

**- వానాకాలం సేద్యం పనుల్లో అన్నదాతలు**

**నిజామాబాద్,జూన్4:** జిల్లా వ్యాప్తంగా రైతులు వానాకాలం సాగుకు శ్రీకారం చుట్టారు. మృగశిర కార్తి ఆరంభానికి నాలుగు రోజులకు ముందే నైరుతి రుతుపవనాలతో జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో అన్నదాతలు ఉత్సాహంగా సాగుకు సమాయత్తం అవుతున్నారు. జిల్లాలోని రైతులు పత్తి సాగుకు మొగ్గు చూపడంతో పలు మండలాల్లో పత్తి విత్తనాలు విత్తుతున్నారు. మరి కొందరు రైతులు పొలాలను సిద్ధం చేసుకొని విత్తనాల కొనుగోళ్లలో అన్నదాతలు బిజీబిజీగా ఉన్నారు. నారాయణపేట మండలం జాజాపూర్, సింగారం తదితర గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలను విత్తుతున్నారు.



## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి

# తెలంగాణ హైకోర్టులో ఊరట

హైదరాబాద్: మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి హైకోర్టు లో ఊరట లభించింది. ఆయనతోపాటు కుటుంబ సభ్యులనూ అరెస్టు చేయొద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జీవన్ రెడ్డిపై భూకబ్జా ఆరోపణల నేపథ్యంలో మొకీల, చేవెళ్ల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. కేసులను సవాలు చేస్తూ ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై, ఆయన కుటుంబ సభ్యులపై అక్రమంగా కేసులు పెట్టారని ఆయన తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. అరెస్టు నుంచి మినహాయింపు కోరగా ఈ మేరకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై "ధర్మం గెలిచింది, న్యాయం గెలిచింది" అంటూ సోషల్ మీడియాలో జీవన్ రెడ్డి పోస్టులు పెట్టారు.

# క్రికెట్ టీంలో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేత

## డాక్టర్ ఎంఎ హకీమ్ మాజీ కోఆప్షన్ సభ్యులు



కోటగిరి, జూన్ 4, ప్రజా జ్యోతి : పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారంలో మాజీ మండల ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఎం ఏ హకీమ్ అధ్వారంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. నాలుగు. టీమ్స్. ఐదవ టీమ్స్ ఫైనల్ ఆడడం జరిగింది. ఫైనల్ టీం. గెలిచిన. మ్యాన్ అఫ్ ది మ్యాచ్. అమీర్. మ్యాన్ ఆఫ్ ద సిరీస్. బబ్లుకు. బెస్ట్ బౌలర్. సతీష్. కు. శాలువాతో సన్మానించారు. ఫస్ట్ విన్నర్ 3000 వేల రూపాయలు. పారితోషికం ఇవ్వడం జరిగింది. సెకండ్ విన్నర్ 2000 రూపాయలు పారితోషికం ఇవ్వడం జరిగింది. తాడు విన్నర్ కు 1000. రూపాయలు పారితోషికం. ఇవ్వడం జరిగింది. ఫైనల్ మ్యాచ్లో విన్ అయిన క్రికెట్ జట్టుకు స్పోర్ట్స్ కిట్టు కోసం 5000. రూపాయలు డొనేట్ చేయడం జరిగింది. అలాగే సెకండ్ విన్ అయిన టీంకు కూడా క్రికెట్ స్పోర్ట్స్ కిట్టు కోసం ఐదు వేల రూపాయలు డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జలపల్లి అధ్యక్షుడు. కే ధనరాజ్. మండల మైనార్టీ సెల్ నాయకుడు అబ్దుల్. వజిత్. జిల్లపల్లి ఫారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గౌస్. దేవి సింగ్. సేరు. డాక్టర్ సజాద్ భాయ్. సోషల్ మీడియా మహమ్మద్ ఖాన్. ఎంపిటిసి రాములు. కోటగిరి ఉపసర్పంచ్. హర్షద్ భాయ్. నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనలో ఇంటర్మీడియట్ విద్యనే ప్రధానం

## ఇంటర్మీడియట్ ప్రథమ )లో రాష్ట్ర టాపర్లుగా నిలిచిన సత్యశోధక్ పూర్వ విద్యార్థినులకు సత్కారం

సిరికొండ, జూన్ 4 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్: విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని నిర్దేశించేది, జీవిత లక్ష్యాలను సాధించేందుకు ఇంటర్ మీడియట్ విద్యనే ప్రధానమని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య అన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 468/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సత్య శోధక్ పూర్వ విద్యార్థినిలు బి. శ్రీనిధి, యస్. స్నేహిత రెడ్డి లను మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక జ్ఞాపికలతో సత్కరించారు. ఈ



సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ..ఉన్నత లక్ష్యంతోపాటు కృషి,పట్టుదల, ఆత్మ విశ్వాసం, దృఢ సంకల్పంతో విద్యాభ్యాసం చేస్తే గొప్ప స్థాయికి చేరవచ్చన్నారు. ఈ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు సురేందర్, నరేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం

## సాధించిన సందర్భంగా బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా సంబరాలు చేసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు



కోటగిరి, జూన్ 4, ప్రజా జ్యోతి. : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించడంతో బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాత ఎన్టీఆర్ అన్న క్యాంటిన్ కూల్చివేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఉచిత భోజనని మరియు అమరావతి రైతులను మహిళలను అనేక కేసులు పెడుతూ మూడు రాజధానుల పేరుతో అమరావతి జేసీసీ నాయకులను అధికారంలో ఉన్నాము కదా అని విర్రవీగి అమరావతి రైతుల పైన మహిళల పైన లాటిఛార్జ్ చేసినదుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని నిజాంబాద్ పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి అక్రమాలు చేశారు వైయస్సార్ పార్టీ నాయకులకు కేవలం కక్ష రాజకీయాలు మాత్రమే చేశారు అని ఆయన మండిపడ్డారు అసెంబ్లీలో కూడా మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారి పైనఇష్టానుసారంగా మాట్లాడిన అటువంటి వైయస్సార్ సిపి నాయకులకు తగిన గుణపాఠం త్వరలోనే వడ్డీతో సహా ఇప్పుడు చెల్లిస్తామని ఆయన అన్నారు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచినటువంటి మా నాయకుడిని మరియు మా తల్లి భువనేశ్వరి గారిని అవమానించడం మరియు స్కిల్ డెవలప్మెంట్ కేసులో కావాలని చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేసి కక్ష సాధింపు చర్యలు పాల్పడ్డారని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు ఏదేమైనా కానీ వైయస్సార్ పార్టీని ఏపీ ప్రజలు బంగాళాఖాతంలో కలిపిన ఏపీ ప్రజలకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# చురుగ్గా కొనసాగుతున్న పాఠశాల అభివృద్ధి పనులు



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 04 : విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకై ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఉద్దేశం అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను చురుగ్గా కొనసాగుతున్న వాటిని ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. మంగళవారం రెంజల్ మండలంలోని కల్లాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో జరుగుతున్నటువంటి పనులను గ్రామ ప్రత్యేకాధికారిగా మరియు అభివృద్ధి అధికారిగా ఆయన పనులను పరిశీలించారు. పాఠశాల ప్రారంభం సమర్పిస్తున్న సందర్భంగా పన్నులు మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలని స్థానిక కార్యదర్శి నవీన్ కు సూచించారు. ముఖ్యంగా మరుగుదొడ్ల విద్యుత్ సౌకర్యము తాగునీటి సమస్య లేకుండా పనులను చేపట్టాలన్నారు. ఈ

# సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 04 : నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా అరవింద్ ధర్మపురి(ఎంపీ) గెలుపొందడంతో రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో భారీ మెజార్టీతో అరవింద్ ఎంపీగా గెలుపొందడంతో బిజెపి నాయకులు టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకొని సంబరాలను ఘనంగా జరిపారు. కాబోయే కేంద్రమంత్రి అంటూ నినాదాలు చేపట్టారు. దేశంలో కూడా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి మూడోసారి ముచ్చటగా ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ కిషోర్, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు చుక్క రాజు, బిజెపి జిల్లా, మండల, బూత్ స్థాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుద్రూర్‌లో ఘనంగా కాంగ్రెస్ నాయకుల సంబరాలు



రుద్రూర్, జూన్ 4 (ప్రజా జ్యోతి) : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కార్ భారీ మెజారిటీ తో గెలవడంతో మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలను జరుపుకున్నారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ పెద్ద ఎత్తున టపాసులు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ఓటర్లకు అరుణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, రాంబాబు, గంగారాం పటేల్, కర్నే అశోక్ అత్కురి మహేష్, పార్వతి ప్రవీణ్, అడప సాయిలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గోడం’ ఘన విజయం

- ఆదిలాబాద్ గడ్డపై.. ఎగిరిన కాషాయ జెండా..
- సిట్టింగ్ స్థానాన్ని మళ్లీ దక్కించుకుని సత్తాచాటిన బీజేపీ - మరోసారి పట్టం కట్టిన ఉమ్మడి ఆదిలాబాద్ వాసులు
- 90,932ఓట్ల మెజార్టీతో గోడం నగేష్ ఘన విజయం - రెండవ స్థానంతోనే సరిపెట్టుకున్న హస్తం పార్టీ
- మూడవ స్థానానికే పరిమితమైన బీఆర్ఎస్ - ఏడు నియోజకవర్గాల్లో కమలం పార్టీ హవా
- లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ కనిపించిన మోదీ మేనియా

**ఆదిలాబాద్, జూన్ 4**

ఆదిలాబాద్ గడ్డపై కమలం పార్టీ మళ్లీ తమ కాషాయ జెండాను ఎగురవేసింది. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం ఏర్పడిన తర్వాత 62ఏళ్లకు 2019ఎన్నికల్లో తొలిసారి గెలిచిన బీజేపీ 2024లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా రెండోసారి గెలిచి సత్తా చాటింది. గత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సోయంబాపురావుపై ఓటమి పాలైన గోడం నగేష్ 2024లోక్‌సభ ఎన్నికల్లో అదే పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలిచి గెలుపొందారు. మంగళవారం జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ మొదటి రౌండునుంచి 23రౌండ్ల వరకు వరుసగా ఆధిక్యతను చాటుతూ వచ్చింది. మొత్తం ఏడు నియోజకవర్గాల్లో 16లక్షల50వేల175 ఓటర్లు ఉండగా 12లక్షల 21వేల 563 ఓట్లు పోలయ్యాయి. 23రౌండ్లలో ఓట్లను లెక్కించారు. బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రంసుగుణపై 90వేల932ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గోడం నగేష్‌కు 567335 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రంసుగుణకు 476403ఓట్లు వచ్చాయి. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రంసక్కు 137217ఓట్లను సాధించారు. భారీగా మరో11వేల743ఓట్లు నోటా ఖాతాలో పడ్డాయి. చిన్నాచితక పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు గెలిచే సత్తాలేకపోయిన వేలల్లో ఓట్లను దక్కించుకున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో రెండో స్థానంలో నిలిచిన బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం మొదటిస్థానం దక్కించుకుని విజయాన్ని కైవసం చేసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికలోనూ ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, సిర్పూర్ నాలుగు నియోజకవర్గాల్లో బీజేపీ గెలుపొందింది. ముందుగా ఊహించినట్లుగానే బీజేపీ అభ్యర్థి గోడంనగేష్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. ముఖ్యంగా ఆదివాసీల ఓట్లతోపాటు యువత, మహిళ ఓటర్లు బీజేపీకి మద్దతుగా నిలిచారు. ప్రధానంగా నరేంద్రమోదీపై ప్రజల్లో ఉన్న ఇమెజ్‌తోపాటు జాతీయ అంశాలు, ఆదివాసీ అభ్యర్థి కావడంతో బీజేపీ అభ్యర్థికి ఎంతో కలిసి వచ్చాయి. ఎన్నికలకు ముందే పార్టీలో చేరినా విజయం మాత్రం గోడంనగేష్ సొంతమయ్యింది. ముఖ్యంగా నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాలు భారీ మెజార్టీని ఇవ్వడంతో బీజేపీ అభ్యర్థి గెలుపునకు అడ్డుకట్ట వేయలేక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేతులెత్తేశాయి.

**- సిట్టింగ్ స్థానం కైవసం....**

2019 లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారి గెలిచి చరిత్రను సృష్టించిన బీజేపీ 2024 ఎన్నికల్లోను గెలిచి సత్తా చాటింది. సిట్టింగ్ ఎంపీ సోయంబాపురావ్‌ను పక్కన పెట్టి ఈ సారి కొత్త అభ్యర్థిని బరిలోకి దింపిన బీజేపీ గెలుపు ఖాయమయ్యింది. 2019 వరకు బీజేపీ తరపున పోటీ చేసిన నేతలెవరికీ కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. కానీ గడిచిన ఐదేళ్లలోనే బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో బలపడింది. 1952లో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం ఏర్పడిన తర్వాత వరుసగా రెండవ సారి ఏ పార్టీ గెలువ లేదు. కానీ బీజేపీ మాత్రం రెండవ సారి గెలిచి రికార్డును సాధించింది. అయితే సోయంను పక్కన పెట్టడంతో పార్టీలో కొంత వ్యతిరేకత వచ్చినా గెలుపు మాత్రం ఖాయమైంది. గడిచిన ఐదేళ్లలో ఇచ్చిన హామీలు పెద్దగా అమలు చేయకపోయిన ఓటర్లు మాత్రం బీజేపీవైపే మొగ్గుచూపినట్లు కనిపించింది. దీంతో బీజేపీకి గెలుపు సులువైందని చెప్పవచ్చు.

**- 90932 ఓట్ల మెజార్టీ..**

ఎవరూ ఊహించని విధంగా బీజేపీ అభ్యర్థి గోడం నగేష్‌కు భారీ మెజార్టీ దక్కింది. గత 2019 లోక్‌సభ ఎన్నికల్లో సోయంబాపురావ్‌కు 37,7374ఓట్లు రాగా రెండో స్థానంలో నిలిచిన గోడం నగేష్‌కు 31,8814 ఓట్లు వచ్చాయి. దీంతో 58,560 ఓట్ల మెజార్టీతో సోయంబాపూరావు గెలుపొందారు. కానీ ఈ సారి అంచనాలకు మించి బీజేపీ మెజార్టీని దక్కించుకుంది. బీజేపీ అభ్యర్థి గోడం నగేష్‌కు 5,67,335 ఓట్లు రాగా రెండో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రంసుగుణ 4,76,403 ఓట్లను సాధించారు. దీంతో బీజేపీ అభ్యర్థి గోడంనగేష్ 90,932 ఓట్ల మెజార్టీని సాధించారు. అయితే ఆదిలాబాద్ నియోజకవర్గంలో మాత్రం 5338ఓట్లు, బోథ్ నియోజక వర్గంలో 4232ఓట్ల మెజార్టీ రావడం చర్చనీయాంశంగా మారింది. ఆదిలాబాద్‌లో బీజేపీ ఎంపీ అధికారంలో ఉండగా బోథ్ నియోజకవర్గం గోడం నగేష్ సొంత నియోజక వర్గం కావడం గమనార్హం. అయితే ఈ రెండు నియోజక వర్గాల్లో ఆశించిన స్థాయిలో మెజార్టీ రాలేదన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లోనే బీజేపీకి భారీ మెజార్టీ వచ్చినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది.

**- అంచనాలు తారుమారు..**

అధికార పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అంచనాలు తారుమారయ్యాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో 4,65,476 ఓట్లను సాధించి మొదటిస్థానంలో నిలిచిన బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలు వచ్చేసరికి 1,37,217 ఓట్లను సాధించి మూడవ స్థానానికే పరిమితమయ్యింది. కాంగ్రెస్ అధికారంలోకి రాడంతో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు ముఖ్యనేతలు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరినా ఫలితం లేకుండా పోయింది. వలస నేతల మద్దతు కాంగ్రెస్‌కు కలిసి వచ్చినట్లు కనిపించలేదు. అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్‌సభ ఎన్నికల్లో రెండింతల ఓట్లను సాధించినా చివరకు గెలువలేక పోయింది. దీంతో రెండో స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్, నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆశించిన స్థాయిలో ఓట్లను సాధించిన నిర్మల్, ముథోల్, సిర్పూర్ నియోజకవర్గాల్లో బీజేపీ స్పీడుకు కాంగ్రెస్ తట్టుకోలేకపోయింది. ఈ మూడు నియోజకవర్గాల్లోనే బీజేపీ భారీ మెజార్టీని దక్కించుకుంది.

**- అంతటా బీజేపీ హవా..**

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, సిర్పూర్ నియోజక వర్గాల్లో గెలుపొందిన బీజేపీ మిగితా నియోజకవర్గాలైనా ఆసిఫాబాద్ మినహా ఖానాపూర్, బోథ్ నియోజకవర్గాల్లోను ఆధిక్యతను చాటింది. దీంతో విజయం బీజేపీ సొంతమయ్యింది. మొదటి రౌండు నుంచి 11వ రౌండు వరకు బీజేపీ హవా కనిపించినా 12వ రౌండు వద్ద 70 ఓట్ల స్వల్ప మెజార్టీ తగ్గింది. ఆ తర్వాత 23వ రౌండు వరకు ఆధిక్యతను చాటింది. ఖానాపూర్‌లో కాంగ్రెస్, బోథ్, ఆసిఫాబాద్ నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. బీఆర్ఎస్ పూర్తిగా డీలా పడిపోయి చేతులేత్తేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు కలిసివచ్చింది. కేవలం హిందుత్వం, మోదీ ఇమేజ్ లోక్‌సభ ఎన్నికల్లో పనిచేసిందన్న టాక్ వినిపిస్తోంది. కొన్ని చోట్ల పార్టీలకతీతంగా బీజేపీకి ఓట్లు పడినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా కేంద్రంలో మాత్రం మోదీ ప్రభుత్వం ఉండాలనే ఉద్దేశ్యంతో బీజేపీకి మెజార్టీ ఓటర్లు మద్ధతుగా నిలిచారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా బీజేపీకి అండగా నిలవడంతో భారీ మెజార్టీ సాధ్యమయ్యింది.

**- నోటా ఖాతాలో భారీ ఓట్లు..**

ప్రధానపార్టీల తర్వాత నోటా ఖాతాలోనే భారీ ఓట్లు పడ్డాయి. ప్రతి నియోజకవర్గంలో వెయ్యికి పైగా ఓట్లు నోటాకు పడినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. మొత్తం ఏడు నియోజకవర్గాల్లో 11,743 ఓట్లు నోటాకు పడ్డాయి. గుర్తింపు పొందిన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కంటే నోటాకే ఎక్కువగా దక్కాయి. లోక్‌సభ ఎన్నికల బరిలో 12మంది అభ్యర్థులు నిలిచిన కొంతమంది ఓటర్లకు ఇందులో ఎవరూ నచ్చకపోవడంతో నోటాకు ఓటు వేశారు. పోస్టల్ బ్యాలెట్‌లోనూ కొన్ని ఓట్లు నోటాకు పడ్డాయి.

## మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల సంబరాలు



**సిరికొండ, జూన్ 4 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల గెలుపోటముల ఉత్కంఠకు తెరపడింది. మంగళవారం జరిగిన ఎన్నికల లెక్కింపులో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా రెండవసారి పోటీ చేసిన ధర్మపురి అరవింద్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ధర్మపురి అరవింద్ గెలుపు లో కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, అన్ని గ్రామాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి నక్క రాజేశ్వర్ సూరునీడ గోపి బాబురావు రామస్వామి లింబాద్రి శ్రీనివాస్ నవీన్ భూమారెడ్డి జనార్ధన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం కూటమి పార్టీ గెలవడం చరిత్రలో అపురూప ఘట్టం. డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి

**కోటగిరి, జూన్ 4, ప్రజా జ్యోతి.**



ఆంధ్రప్రదేశ్లో సారవత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అపురూపమైనటువంటి విజయాన్ని అందించిన ఆంధ్రపదేశ్ జనానికి మొట్టమొదటిగా అభినందన చంద్రబాబు నాయుడు వారికి అభినం దనలతో కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ నివాసి డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి అయినా అనంత పరవశం చెందుతూ ప్రపంచంలోనే తెలుగు వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు రానున్న రోజుల్లో ఆంధ్ర రాష్ట్రం సుఖ సంతోషాలతో దే ద్వీపమై వెలుగుతుందని అభివృద్ధిలో పోటీపడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలు దేశంలోనే ప్రగతి సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ హెడ్కర్ గెలుపొందినందుకు కోటగిరి పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

**కోటగిరి, జూన్ 4, ప్రజా జ్యోతి**



కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ గెలుపొందినందుకు ఉమ్మడి మండలాల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వయంగా సురేష్ రెడ్డి గారిని కలిసి పూలపుచ్చాలు అందించారు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాజ్ దేశాయ్, గంగాధర్ దేశాయి, కొత్తపల్లి ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి ,నజీర్, కొల్లూరు కిషోర్, కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.